## ముగిసిన క్రికెట్ పోటీలు -విజేత కావూరు ప్రిన్స్ యూత్

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 15**

మండలంలోని కావూరులో అప్పాపురం మార్గంలో ఈ నెల 3వ తేదీ నుంచి నిర్వహిస్తున్న కావూరు యూత్ టెన్నిస్ బాల్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఆదివారం ముగిసాయి. కావూరు ప్రిన్స్ యూత్ మరియు ,ఇర్లపాడు జట్లమధ్య హోరాహోరీగా జరిగిన పోరులో కావూరు యూత్ జట్టు విజేతగా నిలిచింది. విజేత జట్టు కావూరు ప్రిన్స్ యూత్ కు పట్టణానికి చెందిన జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో సభ్యులు జెర్రిపోతుల బుల్లిబాబు 20,116/- రూపాయలు మొదటి బహుమతిగా అందజేశారు. ఇర్లపాడు టీమ్ ద్వితీయ బహుమతి సాధించగా విఘ్నేశ్వర పాలకేంద్రం వాసు 15,116 రూపాయలు ద్వితీయ బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో



ముఖ్య అతిథిగా మాజీ ఏజిపి దాసరి చిట్టిబాబు పాల్గొన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# పల్నాడు జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండానే

# అక్రమ నీటి వ్యాపారం

**మినరల్ వాటర్ పేరుతో జనరల్ వాటర్ అమ్మకాలు**

**అనారోగ్యానికి గురవుతున్న ప్రజలు**

**నిబంధనలను అతిక్రమించి అడ్డగోలు వ్యాపారం**

**కరువైన అధికారుల పర్యవేక్షణ**

**పెన్ పవర్, ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో, జూన్ 15**

మినరల్ వాటర్ పేరుతో పల్నాడు జిల్లాలోని పట్టణాలలో, గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి దందా యదేచ్ఛగా జరుగుతుంది. కనీస ధర ఒక బిందె రూ.5 ఉండగా రూ.10 నుండి రూ.30 వరకు అమ్ముతూ దండుకుంటున్నారు. కొందరు ట్రస్టుల పేర్లతో వాటర్ ప్లాంట్లను నిర్వహిస్తూ అడ్డదారుల్లో సంపాదిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. స్వచ్ఛంద సంస్థలకు పన్ను మినహాయింపులతో పాటు ప్రభుత్వం నుండి పలు రాయితీలు వర్తిస్తాయని, ఇలాంటి సంస్థలు ప్రజలకు మంచినీటిని చౌకగా ఇవ్వాల్సి ఉండగా దానిని అమలు చేయకుండా ప్రభుత్వానికి వెళ్లే ఆదాయాన్ని కూడా వీరేకాజేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వున్నాయి. పర్యవేక్షించాల్సిన అధికారులు మినరల్ వాటర్ ప్లాంట్ వ్యాపారులు ఇచ్చే మామూళ్ల మత్తులో నిబంధనలకు విరుద్ధంగా ప్లాంట్లు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

పల్నాడు జిల్లా పరిదిలోని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో మినరల్ వాటర్ దందా విస్తరిస్తుంది. పట్టణాల్లో, గ్రామాల్లో పుట్టగొడుగుల్లా మంచినీటి వాటర్ ప్లాంట్ లు పుట్టుకొస్తూనే ఉన్నాయి. మినరల్ వాటర్ పేరిట మంచినీటి దందా జిల్లాలో మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. ఇష్టారాజ్యంగా ప్లాంట్లను నిర్వహిస్తూ అపరిశుభ్ర నీరు అందిస్తూ వ్యాపారులు ప్రజల సొమ్ము దోచుకుంటున్నారు. గతంలో టిన్నులలో మంచినీటిని అందజేసిన మినరల్ వాటర్ ప్లాంట్ల వారు ప్రస్తుతం వాహనాలపై పెద్ద పెద్ద ట్యాంకర్లతో నీటిని నింపుకొని తమ



వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. జిల్లాలో పట్టణాలు మరియు గ్రామాలలో పదుల సంఖ్యలో ఆటోలలో పెద్దపెద్ద ట్యాంకులు తీసుకొని వెళ్తూ ఈ అక్రమ దందా కొనసాగిస్తున్నారు. ఇంత జరుగుతున్న ఈ వాటర్ ప్లాంట్లపై అధికారులు పర్యవేక్షణ చేయకుండా గాలికి వదిలేస్తున్నారు. దీనివల్ల ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం పొంచి ఉంది.

**ప్లాంట్ల వద్ద అపరిశుభ్ర వాతావరణం :**

నిత్యం ఇళ్ళు, వ్యాపార సముదాయాలు మరియు కార్యాలయాల్లో ఉపయోగించే మంచినీటి క్యాన్లను ఎప్పటికప్పుడు విధిగా మార్చాలి. కానీ రెండు మూడు సంవత్సరాల వరకు ఎవరు మార్చరు. మంచినీటి క్యాన్లపై రిజిస్టర్ అయిన సంస్థ పేరుతో లేబుల్ ఉంచాలి. కానీ అవి ఎక్కడ కనిపించడం లేదు. ప్యాకింగ్ యూనిట్ స్టెరైల్ గా వాడే ఆపరేషన్ థియేటర్ల మాదిరిగానే ఉండాలి. కానీ అపరిశుభ్ర వాతావరణం, పరిశుభ్రత లేని ప్రదేశాల్లో ఈ ప్లాంట్లను నిర్వహిస్తున్నారు. ఏడాదిలో 8 నెలల పాటు ఎంత ఆదాయం ఉంటుందో ఈ వేసవిలో రెట్టింపు ఆదాయం సమకూరుతుంది. వాటర్ ప్లాంట్ల దందాపై అధికారులు కన్నెత్తి కూడా చూడడం లేదని దీంతో వాటర్ ప్లాంట్ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు ఎవరు పర్యవేక్షణ చేయకపోవడంతో ప్రజారోగ్యాన్ని కాపాడేది ఎవరంటూ జిల్లా లోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ప్లాంట్ నుంచి నీటిని తరలించే సమయంలో జాగ్రత్తలు పాటించడం లేదు. మండే ఎండలో ప్లాస్టిక్ డబ్బాల్లో తరలిస్తున్నారు. వాటిపై ఎండ పడకుండా చర్యలు తీసుకోవడం లేదు. నీటి శుద్ధికి చాలా సమయం పడుతుంది, కాని డిమాండ్ రీత్యా తూతూ మంత్రంగా శుద్ధిచేసి విక్రయిస్తున్నారు. చాలా ప్రాంతాల్లో నెలల తరబడి క్యాన్లను శుభ్రం చేయడంలేదు. ప్లాస్టిక్ క్యాన్లను కాలపరిమితికి మించి వాడటం నిషిద్ధమని తెలిసినా.. పట్టించుకోవడం లేదు. దీనిపై అధికారుల పర్యవేక్షణ లేదు అని ప్రజలు వాపోతున్నారు.



**నియమ నిబంధనలు గాలికి :**

వాల్టా చట్టం ప్రకారం భూగర్భ గనులు, జలవనరుల శాఖ నుంచి వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు అనుమతులు తీసుకోవాలి. 500 మీటర్ల పరిధిలో వేరే బోరు ఉండకూడదు. ఫ్యాక్టరీలు రసాయన కర్మాగారాలకు దూరంగా బోరు ఏర్పాటు చేసి ఉండాలి. ప్లాంట్ నిర్వాహకులు స్థానిక సంస్థల నుంచి (అనగా పట్టణమైతే మునిసిపాలిటి, గ్రామమైతే పంచాయతి), ఆరోగ్యశాఖ, కాలుష్య నియంత్రణ మండలి, తూనికలు కొలతల శాఖ, ఆహార భద్రతాధికారి, విద్యుత్ మరియు వాణిజ్య పన్నుల శాఖల నుంచి అనుమతులు తప్పనిసరిగా పొందాలి. ఏ ఒక్కరి అనుమతి లేకపోయినా సంబంధిత అధికారులు ప్లాంట్లను సీజ్ చేయాలి. ఐఎస్ఐ గుర్తింపు కూడా వాటర్ ప్లాంట్ కు తప్పనిసరే, కానీ జిల్లాలో పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఏ అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ వాటర్ ప్లాంట్లను నిర్వహిస్తున్నారు. ప్యూరిఫై చేసిన తాగునీటిలో టోటల్ డిశ్చార్జ్ సాల్వెంట్, టి.టి.ఎస్ ఖనిజాల స్థాయి లీటర్ కు 500 మిల్లి గ్రాముల కంటే తక్కువ ఉండాలి. నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షకు ల్యాబ్, పరికరాలు, రసాయనాలు ఉండాలి. బీ.ఎస్.ఐ నిబంధనల ప్రకారం మైక్రో బయాలజిస్ట్, కెమిస్టులను నియమించుకోవాలి. నీటిని 12 సార్లు శుద్ధి ప్రక్రియ చేయాల్సి ఉంటుంది. అనంతరం నీటిని డబ్బాల్లో నింపే ముందు 48 గంటలపాటు నిల్వ ఉంచాలి. అనంతరం కెమిస్ట్ పరీక్షలు జరపాలి. ఇందుకోసం మైక్రో బయలాజికల్ ల్యాబ్ ఉండాలి. కానీ ఈ నిబంధనలు ఏ ఒక్క మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకుడు పాటించడం లేదు. ఐ.ఎస్.ఐ ప్రమాణాలు పాటించి ప్లాంట్ ఏర్పాటు చేస్తే కనీసం రూ.20 లక్షల వరకు పెట్టుబడి అవుతుంది. కానీ ఆ ప్రమాణాలు పాటించకుండా నిభందనలు గాలికొదిలేసి రూ.3 లక్షలు నుండి రూ.5 లక్షల రూపాయలతో మాత్రమే ప్లాంట్లు పెట్టేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఈ మినరల్ వాటర్ ప్లాంట్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## దేశం ఆశ్చర్యపోయేలా, మోదీ గర్వించేలా

# 'యోగాంధ్ర' చరిత్రలో నిలవాలి

**తనకు అప్పగించిన పని చంద్రబాబు సమర్థవంతంగా చేస్తారని మోదీ నమ్మకం : ప్రత్తిపాటి.**

**చంద్రబాబు, లోకేశ్ ప్రతిష్ఠ పెరిగితే రాష్ట్రానికే మేలు : ప్రత్తిపాటి.**

**తల్లికి వందనంతో చంద్రబాబు చరిత్ర సృష్టించారు. సూపర్-6 అమలుతో జగన్ అడ్రస్ గల్లంతే : ప్రత్తిపాటి**





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 15 :**

చిలకలూరిపేట: దేశం గర్వించేలా, రాష్ట్ర ప్రతిష్ఠ ఇనుమడించేలా చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ ల పేరు ప్రఖ్యాతులు పెంచేలా జూన్ 21న సాగరతీరాన జరిగే యోగాంధ్ర కార్యక్రమం చరిత్రలో నిలిచిపోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. యోగాంధ్ర నిర్వహణ విజయవంతంపై ఆదివారం ఆయన విశాఖపట్నంలోని గురజాడ కళాపరిషత్, స్థానిక వీ.ఆర్.డీ.ఎం.ఏ కార్యాలయంలో కూటమిపార్టీల శ్రేణులు, డ్వాక్రా, మెప్మా సంఘాల మహిళలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. యోగాంధ్ర బహిరంగ సభా నిర్వహణలో భాగంగా విశాఖపట్నం నార్త్ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ గా ప్రభుత్వం తనకు అప్పగించిన బాధ్యతల నిర్వహణకు ప్రతి ఒక్కరి సహకారం కావాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి కోరారు.

**సూపర్-6 అమలుతో జగన్ అడ్రస్ గల్లంతే...**

తల్లికి వందనం అమలుతో చంద్రబాబు చరిత్ర సృష్టించారని, సూపర్ -6 అమలైతే జగన్ అడ్రస్సే గల్లంతవుతుందని, ప్రభుత్వ పథకాల ఫలాలు అందాక ప్రజలు వైసీపీని పూర్తిగా మర్చిపోతారని ఈ సందర్భంగా ప్రత్తిపాటి పేర్కొన్నారు. కూటమిప్రభుత్వ ఏడాది పాలన ప్రజలకు ఎంతో మేలుచేసిందని, చంద్రబాబు.. పవన్ కల్యాణ్ నాయకత్వం రాష్ట్రానికి ఎలా దోహదపడుతుందో ప్రజలు ఆలోచించాలని ప్రత్తిపాటి సూచించారు. విద్యాశాఖ మంత్రిగా లోకేశ్ ప్రతి తల్లి కళ్లల్లో ఆనందం నింపాడని, ప్రతి విద్యార్థి జీవితం నిలబెట్టాడని ప్రత్తిపాటి తెలిపారు. మోదీ భారతీయ యోగాను ప్రపంచానికి పరిచయం చేసి, దేశఖ్యాతిని పెంచారని, యోగా ప్రయోజనాలు, ఫలితాల గురించి అందరూ అవగాహన పెంచుకోవాలని ప్రత్తిపాటి సూచించారు.

**తనకు అప్పగించిన పని చంద్రబాబు సమర్థవంతంగా నిర్వహిస్తాడని మోదీకి నమ్మకం...**

తనకు అప్పగించిన పని, బాధ్యతల్ని చంద్రబాబు సమర్థవంతంగా నిర్వహిస్తాడనే నమ్మకం ప్రధాని మోదీకి ఉందన్న ప్రత్తిపాటి. ఆ నమ్మకంతోనే అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణ భాధ్యతల్ని మన నాయకుడికి అప్పగించారన్నారు. కేంద్రంలో చంద్రబాబు, లోకేశ్ ప్రతిష్ఠ పెరిగితే, అది రాష్ట్రప్రగతికి ఎంతగానో ఉపకరిస్తుందనే విషయాన్ని అందరూ గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలని, నిత్యయోగాతో అనారోగ్యం దరిచేరదని, ఆసుపత్రులు..మందులతో పని ఉండదని ప్రత్తిపాటి చెప్పారు. విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందన్నారు. యోగా అభ్యాసం అనేది చంద్రబాబుకోసమో.. పవన్ కల్యాణ్ కోసమో అని కాకుండా మన ఆరోగ్యం కోసమనే అవగాహన ప్రతిఒక్కరిలో ఉండాలని ప్రత్తిపాటి తెలియచేశారు. సాగర తీరాన సముద్రానికి పోటీకీ మరో జనసముద్రం ప్రధానికి కనిపించాలని, ఏపీ ప్రభుత్వం నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ రికార్డుతో పాటు, మరెన్నో ప్రతిష్ఠాత్మక పురస్కారాలు సాధిస్తుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తంచేశారు. సమీక్ష సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, వీ.ఆర్.డీ.ఎం.ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు, కార్పొరేటర్లు, మెప్మా, డ్వాక్రా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## పల్నాడులో ఫ్యాక్షన్ సహించం..!

**హత్యరాజకీయాలకు చంద్రబాబు వ్యతిరేకి..!**

**గుండ్లపాడు పర్యటనలో ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి**



**వెల్దుర్తి: జూన్ 15 (పెన్ పవర్)**

పల్నాడులో ఫ్యాక్షన్ ను ఎట్టిపరిస్థితిలో సహించబోమని నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణదేవ రాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వెల్దుర్తి మండలం, గుండ్లపాడు గ్రామంలో ఆదివారం వారు పర్యటించారు. ఇటీవల ప్రత్యర్థుల చేతిలో హత్యగావించబడిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,దివంగత జెవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా బొదిలవీడు గ్రామ శివారులో హత్య జరిగిన ప్రదేశాన్ని ఎంపీ సందర్శించారు. హత్య జరిగిన విధానాన్ని ఎమ్మెల్యే జూలకంటి ఎంపీకి వివరించారు. అనంతరం దివంగత జెవిశెట్టి వెంకటేశ్వర్ల, కోటేశ్వరరావు గృహాలకు వెళ్లి.., వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి.., అన్నీ విధాలుగా పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జెవిశెట్టి సోదర్ల కుటుంబాల చేస్తున్న ఆర్తనాదలు తనను ఎంతగానో కలిచివేస్తోందని ఎంపీ లావు అవేదన వ్యక్తం చేశారు. ఏడాది కాలంలో పల్నాడు ప్రాంతంలో ఎక్కడ అక్రమ కేసులు, అక్రమంగా అరెస్ట్ లు..,దాడులు లేవని.., ప్రశాంతంగా పాలన సాగిస్తున్న ప్రాంతంలో వైసీపీ నాయకులు కుట్రలు చేస్తున్నారని ఎంపీ వాపోయ్యారు. జెవిశెట్టి సోదర్లను హత్య చేసిన ఏ ఒక్కరిని వదిలే ప్రసక్తే లేదని, పాత్రదారులు,సూత్రదారులను కఠినంగా శిక్షిస్తామని చెప్పారు. అసాంఘీక శక్తులపై ఉక్కుపాదం మోపి.., పల్నాడులో శాంతిని నెలకొల్పొందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారని ఆయన వివరించారు. త్వరలో చంద్రబాబుతో జెవిశెట్టి కుటుంబ సభ్యులకు భేటీ ఏర్పాటు చేసి.., బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. ఉద్యోగం, పక్కా ఇంటి నిర్మాణానికి ప్రభుత్వంతో పాటు తమవంతు సాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**పల్లెల్లో చిచ్చుపెడితే ఖబడ్దార్..!**

మాచర్ల నియోజకవర్గంలోని పచ్చని పల్లెల్లో చిచ్చు రాజేయ్యాలని చూస్తే ఖబడ్దార్ అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు. జెవిశెట్టి సోదర్ల హత్యలకు చట్టప్రకారం శిక్షలు పడేవరకు పోరాడతామని ఆయన చెప్పారు. వారి కుటుంబాలకు పార్టీ అండగా ఉండటమేకాకుండా, సమాజక భరోసా కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు. అరాచక శక్తులు వెన్నుతట్టే జగన్ రెడ్డి, వారికి ఏదో అన్యాయం జరుగుతోందని ధర్నాలు చేయడం హాస్యస్పందంగా ఉందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు పరిశ్రమలు, పెట్టుబడులు గురించి ఆలోచిస్తుంటే.. మరోవైపు జగన్ రెడ్డి ప్రాంతాలు, మతాలు, కులాల మధ్య చిచ్చురేపుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్య మిత్ర ప్రసాద్ సేవలు అభినందనీయం..

**రోడ్డుపై వెళ్తున్న వ్యక్తికి ద్విచక్ర వాహనం ఢీకొని విరిగిన కాలు..**
**క్షతగాత్రునికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలు వర్తించే విధంగా రాత్రి సమయంలో చొరవ చూపి సేవలందించిన వైద్య మిత్ర మిద్దెపోగు ప్రసాద్..**





**మాచర్ల జూన్ 15 (పెన్ పవర్)**

మాచర్ల పట్టణంలోని నెహ్రూ నగర్ ప్రాంతానికి చెందిన షేక్ నాసర్ వలి కందిపప్పు మిల్లు లో పని ముగించుకుని ఇంటికి వెళ్తున్న సమయంలో శనివారం రాత్రి 10 గంటల సమయంలో గుంటూరు రోడ్డులోని చెన్నకేశవ కాలనీ సమీపంలో మాచర్ల నుండి మంచికల్లు వెళున్న పాత శ్రీను అనే వ్యక్తి మద్యం మత్తులో ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా నడపడంతో అదుపుతప్పి నాసర్ వలిని ఢీకొనడంతో ఎడంకాలు విరిగిపోయింది. విషయం తెలుసుకున్న బంధువులు నాసర్ వలిని మాచర్ల ప్రభుత్వాసుపత్రిలో చేర్చారు.వైద్యులు ప్రథమ చికిత్స చేసి నరసరావుపేటకు రిఫర్ చేశారు.ఇదిలా ఉంటే క్షతగాత్రుడికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు చాలా కాలం క్రితం పోయినవి.వాటికి సంబంధించిన ఎటువంటి ఆధారాలు కూడా లేవు.కుటుంబ సభ్యులు మాచర్ల ప్రభుత్వ వైద్యశాలలో పనిచేసే వైద్య మిత్ర మిద్దె పోగు ప్రసాద్ నెంబర్ సేకరించి విషయం తెలియజేశారు. ఆయన రాత్రి 11:30 సమయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆసుపత్రికి వచ్చి క్షతగాత్రుని కుమారుడి ఆధార్ నెంబర్తో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ వెబ్సైట్లో వెతికి క్షతగాత్రుని ఆధార్ నెంబర్ రేషన్ కార్డు నెంబర్ను తీసి అప్పటికప్పుడు రిజిస్ట్రేషన్ చేసి క్షతగాత్రున్ని నరసరావుపేట పంపారు.ఆ సమయంలో వైద్య మిత్ర ప్రసాద్ ఆ చొరవ తీసుకోకపోతే క్షతగాత్రుడికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలో ఆరోగ్య సేవలు వర్తించేవి కావు. అర్ధరాత్రి సమయంలో వైద్య మిత్ర అందించిన సేవలకు క్షతగాత్రుని కుటుంబ సభ్యులు ప్రసాదును అభినందించారు.

## మెగా జాబ్ మేళాకు తరలిరండి..!

**-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



**మాచర్ల: జూన్ 15 (పెన్ పవర్ న్యూస్)**

పట్టణంలోని స్థానిక బస్టాండ్ ఎదురుగా ఉన్న ఎస్వీఆర్ డిగ్రీ కళాశాల నందు ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. యువత ఉపాధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఆ సంకల్పంతోనే మాచర్ల నియోజకవర్గ పరిధిలో వరుస జాబ్ మేళాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా ఏపీ, తెలంగాణ ప్రాంతాల్లో కార్పోరేట్ రంగ సంస్థల్లో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. బ్యాంకింగ్, విద్యా, ఫార్మా, ఆటోమొబైల్, అగ్రికల్చర్ రంగాల్లో దాదాపు 600 లకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసుకునేందుకు సంస్థలు పోటీపడుతున్నాయని, ఈ సదావకాశాన్ని నియోజకవర్గ యువత అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు.

## కావలి రెడ్ క్రాస్ బృందానికి యంయల్ఏ అభినందనలు

**కావలి పెన్ పవర్ - జూన్ 15**

కావలి రెడ్ క్రాస్ బృందాన్ని శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అభినందించారు. శనివారం ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్బంగా గుంటూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి పురస్కారాల ప్రధానం కార్యక్రమంలో కావలికి రెడ్ క్రాస్ కు 5 అవార్డులు సాధించడం పట్ల యంయల్ఏ హర్షం వ్యక్తం చేశారు. కావలి పట్టణంలో రెడ్ క్రాస్ చేపట్టబోయే సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని, రాజకీయపార్టీల ప్రమేయం లేకుండా సేవలు అందించాలని అయన అన్నారు. ఈ సందర్బంగా రాష్ట్రస్థాయిలో ఒకేరోజు అత్యధిక రక్తదాతలతో శిబిరం నిర్వహించి ప్రధమ స్థానం సాధించిన టీం సేవియర్స్ అధ్యక్షుడు నల్లిపోగు ప్రణీత్ ను ఈ సందర్బంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు డి రవిప్రకాష్, కె హరినారప రెడ్డి, ఏ మధుసూదనరావు, మద్దుల నరసింహారావు, బి యస్ ప్రసాద్ మరియు యంయస్ఆర్ డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ రాజ్ కుమార్ చౌదరి పాల్గొన్నారు.



# నిబంధనల పేరుతో తల్లికి వందనం కోతలు వద్దు...

**ఎన్నికల హామీలు అమలు చేయకుండా ఏడాది పాలన సుపరిపాలన అని కేంద్రంలో మోడీ రాష్ట్రంలో బాబు ప్రచారం చేయటం ప్రజలని మోసం చేయటమే అని సిపిఐ(యం) కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి విమర్శించారు..**

**చీరాల ,పెన్ పవర్ ,జూన్ 15**

చీరాలలో జరుగుతున్నా సీపీఎం జిల్లా నాయకులు శిక్షణ తరగతులు సందర్భంగా రెండో రోజు మొదటి క్లాస్ పార్టీ కార్యక్రమం పి.ఆంజనేయులు రెండో క్లాస్ పార్టీ అఖిల భారత మహాసభలు కర్తవ్యాలు అమలు గురించి డి.రమాదేవి గారు బోధించారు...ఈ సందర్భంగా రాష్ట్రంలో,కేంద్రంలో ప్రభుత్వాలు గురించి మాట్లాడుతూ దేశంలో మోదీ ప్రభుత్వం ప్రజలునీ భాష,ప్రాతం పేరుతో విడగొడుతుంది,రాష్ట్రాలు హక్కులు హరిస్తుంది,వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుంది,విడిపోయిన ఆంధ్ర రాష్ట్రంకు నిధులు ఇవ్వకుండా కేంద్రం మోసం చేస్తుంటే ఏడాది పాలనలో కేంద్రం ప్రభుత్వంలో భాగంగా ఉన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు నోరు మెదప కుండా మోడీ భజన చేస్తున్నారు,రాష్ట్రానికి లక్షలు కోట్లు పెట్టుబడులు వస్తున్నట్లు ప్రచారం చేసుకొంటూ ప్రకటనలు ఘనంగా చేసుకొంటున్నారు.రాష్ట్రంలో నూతన మెడికల్ కాలేజీలు ప్రవేట్ పరం చేయటం అంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీలుకి రెడ్ కార్పెట్ పరిచయమే అని విమర్శించారు,తెలుగుదేశం కూటమి ఎన్నికల్లో వాగ్దానం చేసినట్లుగా తల్లికి వందనం నగదును అర్హులైన విద్యార్థులందరికీ నిబంధనలు సడలించి తల్లుల ఖాతాల్లో జమ చేయాలి,అడ్డగోలు నిబంధనలతో దాదాపు 9 లక్షల కుటుంబాలకు అన్యాయం జరిగే అవకాశం ఉంది.ఆదాయ పరిమితిని సడలించి గ్రామాల్లో 2.5 లక్షలు,పట్టణాల్లో 3లక్షల లోపు ఆదాయం ఉన్న కుటుంబాలన్నింటినీ



తల్లికి వందనం వర్తింపజేయాలని,ఆదాయంతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వారందరికీ,ఈ విద్యా సంవత్సరం ఒకటో తరగతి,ఇంటర్లో అడ్మిషన్లు అయిన వెంటనే వారికి కూడా నగదు చెల్లించాలి, స్కీం వర్కర్స్,వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ఈ పథకాన్ని వర్తింపచేయాలి,గత ప్రభుత్వం విధించిన షరతులను విమర్శించిన టీడీపీ ప్రభుత్వం ఇప్పుడు అంతకుమించిన షరతులుపెట్టి నగదును కూడా తగ్గించడం సరికాదురూ.15,000 వేలు నేరుగా తల్లులకు చెల్లిస్తామని, ఇప్పుడు



రూ.2,000 మినహాయించారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా ఇస్తామని చెప్పి,ఫీజు రీఎంబర్స్మెంట్ పొందుతున్న కుటుంబంలోని విద్యార్థులకు ఈ పథకం అమలు కాకుండా మినహాయించడం హామీ ఉల్లంఘనే.ఇంత వరకు ఫీజురియంబర్స్మెంట్ ఎవరికీ ఇవ్వకుండానే ఆ పేరుతో తల్లికి వందనంపై కోత విధించడం అన్యాయం విద్యాహక్కు చట్టం కింద ప్రైవేట్ స్కూళ్లలో చదువుతున్న వారి తల్లులకు కాకుండా నేరుగా స్కూళ్ల మేనేజ్మెంట్ల ఖాతాలకు చెల్లించడం ప్రభుత్వ విద్యను దెబ్బతీసే కుట్ర మానుకోవాలి.ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి.కృష్ణ మోహన్, ఎన్.బాబురావు, సిహెచ్. మణిలాల్,జిల్లా కమిటీ సభ్యులు కొండయ్య, టి.వెంకటేశ్వర్లు, ఏం.ఆంజనేయులు, తిరుమల, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడే స్కిల్స్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో మాచర్ల ఎస్ వి ఆర్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా




**మాచర్ల జూన్ 15 (పెన్ పవర్)**

డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ వారి అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ( ఏ పి ఎస్ ఎస్ డి సి ) మరియు ఎస్.వి.ఆర్ డిగ్రీ కళాశాల, మాచర్ల వారి అధ్వర్యంలో జాబ్ మేళను నిర్వహిస్తున్నారు. పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఈ. తమ్మాజి రావు గారు, ఎస్.వి. ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ.వెంకట రామయ్య గారు మాట్లాడుతూ, సోమవారం ఎస్.వి.ఆర్ డిగ్రీ కళాశాల, మాచర్ల , పల్నాడు జిల్లా నందు జాబ్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ డ్రైవ్ ను మాచర్ల నియోజకవర్గ పరిసర ప్రాంత యువతి యువకులు అందరూ ఈ జాబ్ మేళా లో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలసిందిగా తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు సుమారు 10 కంపెనీలు పాల్గొంటున్నాయి, ఉదాహరణకు. గోదావరి ఆంధ్ర కార్పోరేటివ్ సొసైటీ బ్యాంక్, మాస్టర్ మైండ్స్, హ్యాపీ మొబైల్స్, పేటియం మరియు జస్ట్ డయల్ వంటి పలు రకాల కంపెనీలు హాజరవుతున్నాయి అని తెలియజేసారు. జీతం వారి విద్యార్హతను బట్టి సుమారు 12,000 %--% 35,000 వెల రూపాయల వరకు ఉండవచ్చని తెలిపారు. ఈ జాబ్ డ్రైవ్ కు ఎస్ఎస్సి,ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బి.టెక్, డిప్లొమా, ఫార్మసి, మరియు పి.జి విభాగముల వరకు చదువుకున్నటు వంటి 18-45 సంబబల వయసు గల నిరుద్యోగ యువతి యువకులు వారి యొక్క బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు మరియు పాస్ పోర్ట్ ఫోటో తో నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కాగలరు.

తేదీ:-16-06-2025 సోమవారం :- ఉదయం 9:00 నుండి సాయంత్రం 04:00 వరకు ఇంటర్వ్యూలు జరుగును.

స్థలం :- ఎస్.వి.ఆర్ డిగ్రీ కళాశాల, ఆర్.టి.సి బస్ స్టాండ్ ఎదురు, యం.జి.యం కాంప్లెక్స్ 1వ అంతస్తు, మాచర్ల , పల్నాడు జిల్లా

సంప్రదించవలసిన నంబర్లు: ఆర్. కిరణ్ నాయక్ : 7842747682, ఏ. రమ్యా :7702921219, సురేష్ :9100566581. మరిన్ని వివరములకు పైన తెలిపిన నంబర్లను సంప్రదించగలరు.

గమనిక: రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోనటువంటి యువతీ యువకులు జాబ్ డ్రైవ్ జరుగు ప్రదేశం నందు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని గమనించగలరు.

# ఉచిత సేవలకు మెచ్చి మెడికల్ కిట్టు అందజేత





**వేటపాలెం ,పెన్ పవర్,జూన్ 15**

పమిడాల సుబ్బారావు అలియాస్ షారుఖ్ ఖాన్ ఉచిత సేవలకు మెచ్చి ఆదివారం మెడికల్ కిట్టు అందజేశారు ఈ సందర్భంగా పందిళ్ళపల్లి మాజీ ఉపసర్పంచ్ పోలకం శేఖర్ మాట్లాడుతూ తన పెదనాన్న పెద్దమ్మ అలపర్తి శ్రీరాములు భార్య చంద్రకాంతమ్మ జ్ఞాపకార్థం 10,000 రూపాయలు విలువగల కట్టుకు సంబంధించిన మెడికల్ కిట్టు అందించినట్లు చెప్పారునాలుగు మండలాల పక్క జిల్లాలు తో పాటు మన గ్రామస్తులు ప్రజలు అందరూ వచ్చి షుగర్ పేషెంట్స్, యాక్సిడెంట్ కేసులు, ఇతర గాయాలకు సంబంధించి కేసులు మన గ్రామంలోని వారికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరికీ ఉచితంగా సేవలు విసుకు చెందకుండా కొనసాగించాలని కోరారు అవసరమైతే మరో హెల్పర్ని సైతం అందుబాటులో ఉంచుకోవడానికి అవసరమైన ఆర్థిక నిధులు సమకూర్చేందుకు సహాయపడతానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ చెరుకూరి రాంబాబు మెట్టు వాసు వడిగినేని శ్రీనివాసరావు చెరుకూరి శ్రీనివాసరావు భీమవరపు శ్రీనివాసరావు ఇక్కుర్తి శ్రీమన్నారాయణ బసవ రెడ్డి రాజు బార్లపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## జూన్ 23 సోమవారం ఎస్ కే బి ఆర్ జూనియర్ కాలేజీ నందు వరల్డ్ వెల్ బీయింగ్ ఫౌండేషన్జవారి మెగా జాబ్ మేళా



**మాచర్ల జూన్ 15 (పెన్ పవర్)**

గ్లోరియా ఆఫ్ ఆసియా అవార్డు పొంది, ఐ.ఎస్.ఓ సర్టిఫైడ్ సంస్థ అయిన వరల్డ్ వెల్ బీయింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ డాక్టర్ సాంబేలు శాంతి బాయి ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్న నిరుద్యోగుల కొరకు మెగా జాబ్ మేళా జూన్ 23 సోమవారం పల్నాడు జిల్లా మాచర్ల లోని ఎస్ కే బి ఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఉదయం 9 గంటలకు ఏర్పాటు చేస్తున్నారు. టెన్త్,ఇంటర్, డిగ్రీ, బి.టెక్,పీజీ ఇలా అన్ని విద్యార్హతలు కలిగిన వారికి అవకాశం ఉంటుంది. ఈ జాబ్ మేళాలో ప్రతిష్టాత్మకమైన టెక్ మహేంద్ర , జిఎంఆర్ ఎయిర్ పోర్ట్, కోటక్ ,ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, మెట్రో, పేటీఎం, జస్ట్ డయల్, బ్లింక్ ఇట్, కాపోస్టన్, అక్షర ఎంటర్ప్రైజెస్, షైనీడార్ ఎలక్ట్రానిక్స్ మున్నగు ప్రతిష్టాత్మకమైన కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయి. కాబట్టి ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి ఏర్పాటు చేస్తున్న ఈ సువర్ణావకాశాన్ని నిరుద్యోగులు వినియోగించుకొవాలని శాంతి బాయి తెలిపారు. . కావున జూన్జ23 వ తారీకు సోమవారంజ మాచర్ల ఎస్ కే బి ఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్, వద్దకు ఉదయం 9 గంటలకు ప్రారంభించబడే ఈ జాబ్ మేళాలో విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ సెట్ తీసుకొని మెగా జాబ్ మేళలో పాల్గొనాలని ఈ చక్కటి అవకాశాన్ని నిరుద్యోగులు వినియోగించుకోవలసిందిగా వరల్డ్ వెల్ బీయింగ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సాంబేలు శాంతి బాయి ప్రకటనలో తెలియజేశారు. ఎన్రోల్ చేసుకోవడానికి సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9885398475,8142656530.

# ఉచిత మెగా వైద్య శిబిరం లో పాల్గొన్న... ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి







**పెన్ పవర్ కారంపూడి జూన్15**

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోపల్నాడు ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయాలు అన్నారు.ఆదివారం కారంపూడి పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్నం హాస్పిటల్ మరియు ఆర్కా హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్ ను ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయాలు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రారంభించిన అనంతరం సభలో ఆయన మాట్లాడుతూ వెనుకబడిన పల్నాడు ప్రాంతంలో వైద్య సేవలకు నోచుకొని పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలని ముందుకు వచ్చిన నిర్వాహకులను అభినందించారు.రాబోయే రోజుల్లో పల్నాడు జిల్లా లోని ప్రతి మండల కేంద్రంలో ఇలాంటి మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేసి పేదప్రజల కు అండగా నిలుస్తామని ఆయన అన్నారు.మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత తోనే ప్రజలకు అనారోగ్య సమస్యలు దూరం అవుతాయి అని అన్నారు.మనిషి శరీరం లో ప్రతి అవయవం ముఖ్యమే అని ఏ అవయవం పనిచేయకపోయినా మనిషి ప్రాణానికే ప్రమాదం అని అన్నారు.నియోజకవర్గం లో అభివృద్ధి , సంక్షేమం తో పాటు ప్రజల ఆరోగ్య భద్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలనేదే తన లక్ష్యం అని ఆయన అన్నారు. ఈ క్యాంపు కు ఆర్గనైజర్ గా వ్యవహరించిన ఉన్నం హాస్పిటల్ అధినేత ఉన్నం నాగమల్లిఖార్జునరావు మాట్లాడుతూ కారంపూడి ప్రజలు ఇచ్చిన స్ఫూర్తితో మున్ముందు మరిన్ని హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని అన్నారు. ఈ రోజు క్యాంప్ లో 1236 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పంగులూరు అంజయ్య, పంగులూరు పుల్లయ్య, గోళ్ల సురేష్ యాదవ్, ఉన్నం లక్ష్మీనారాయణ,బొల్నేడి శ్రీనివాసరావు,చప్పిడి రాము,మునుగోటి సత్యం,గాడిపర్తి రమాదేవి,బొమ్మిన శేషగిరి,సరస్వతి బాలూ నాయక్,కటికల బాలకృష్ణ,తండా మస్తాన్ జానీ, ఏచూరి శంకర్,లింగా రమేష్,జానకి రామయ్య , డాక్టర్లు ఉన్నం దీపిక,రాజు నాయుడు,హేమంత్, కారంపూడి మండల ఎన్డీఏ కూటమి నాయకులు, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కళా సంస్థల ఆధ్వర్యంలో పి.ఆర్.మోహన్ సంస్మరణ కార్యక్రమం

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 15 :**

పట్టణంలోని ఆర్వీ ఎస్ హైస్కూల్ ఎదుట వున్న హరినాద్ బాబా మందిరంలో ఆదివారం ఇటీవల మృతి చెందిన కళానిలయం వ్యవస్థాపకులు ప్రగాఢ రాజా మోహనరావు సంస్మరణ కార్యక్రమం జరిగింది. స్థానిక కళా సంస్థలు, ప్రజా నాట్యమండలి, జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏవీ శివయ్య, గంజి పోలయ్య, మున్సిపల్ మాజీ ప్రతిపక్ష నాయకులు జమల్ భాష, సలీం, పేలూరు రామారావు, పేరుబోయిన వెంకటేశ్వర్లు, డా.పీవీ సుబ్బారావు, డా. గట్టు రంగారావు పాల్గొని మాట్లాడారు. రాజమోహన్ వ్యక్తిత్వం గురించి వివరించారు. కళాకారుడిగా పి.ఆర్ మోహన్ తో తమకున్న అనుభవాలు, అనుభూతులు గురించి తోటి కళాకారులు వివరించారు.కళా నిలయం ద్వారా ఎందరో కళాకారులను సృష్టించిన ఘనత పి.ఆర్ మోహన్ దే అని కొనియాడారు. చిలకలూరిపేట ఖ్యాతిని నలుదిశలా వ్యాపింపజేసిన ఋషివలుడు ప్రగఢ రాజమోహన్ రావు అని సభకు అధ్యక్షత వహించిన ఏవీ శివయ్య అన్నారు. తొలుత ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, వివిధ కళా సంస్థల ప్రతినిధులు, కళాకారులు పాల్గొన్నారు.



# విద్యుత్ తీగ తెగి పాక్షికంగా ఇల్లు, ఆస్తి నష్టం

## సంఘటన స్థలాన్ని పరిశీలించిన విద్యుత్ శాఖ అధికారులు

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 15**

చంద్రశేఖరపురం మండలంలోని కోవిలంపాడు గ్రామంలో ముస్లిం కాలనీలో విషాదకర ఘటన చోటు చేసుకుంది కోవిలంపాడు విద్యుత్ సబ్ స్టేషన్ నుండి ముస్లిం కాలనీ ఇండ్ల మీదుగా ఆనికాళ్లపల్లి ఫీడర్ 11 కేవి విద్యుత్తు లైను కలదు ఆదివారం మధ్యాహ్నం సమయంలో షేక్ మస్తానమ్మ గృహమునందు విద్యుత్ తీగ ఒక్కసారిగా తెగి పడటంతో ఇంట్లో మంటలు చెలరేగి పాక్షికంగా ఇల్లు దెబ్బ తిన్నది అలాగే ఇంట్లో గల మంచము సైకిల్ కుర్చీలు బట్టలు, వాషింగ్ మిషన్ టీవీ , కూలర్ మరియు వివిధ వస్తువులు సుమారు 60 వేల రూపాయలు సామాగ్రి దగ్ధమైనట్లు షేక్ మస్తానమ్మ మరియు కాలనీ వాసులు తెలిపారు కాలనీలో సుమారు 60 కుటుంబాలు నివాసము ఉంటున్నారు విద్యుత్ ఘాతానికి చాలాచోట్ల నివాస గృహాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయినట్లు సమాచారం. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం సంభవించకపోవడం ఊరట కలిగించిందని వారన్నారు అగ్నికి గురై ఇంటిలో వస్తువులు కాలిపోవడంతో షేక్ మస్తానమ్మ కుటుంబానికి కాలనీలో నష్టపోయిన నివాస గృహాల్లోని ఎలక్ట్రానిక్ వస్తువులను పరిశీలించి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని కాలనీవాసులు కోరారు ఈ విషయము తెలుసుకొని ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జాబ్ బాషా మరియు కాలనీవాసులు వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు విద్యుత్ శాఖ ఏడి కృష్ణారెడ్డి, పామూరు ఏఈ సిఎస్పురం ఇన్చార్జి షేక్ జిలాని, ఎల్ ఐ కరుణాకర్, జేఎల్ఎం నారాయణ వెంటనే స్పందించి ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి విచారణ ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి లైను మార్చుటకు స్థానిక





ప్రజాప్రతినిధులకు, అధికారులకు తెలియపరిచామని ఇంతవరకు ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి సంఘటనలు జరగకుండా ఇంటిపై నుండి విద్యుత్తు తీగలను, కరెంటు స్తంభాలను తొలగించి ఊరి బయట ఖాళీ స్థలాల మీదుగా విద్యుత్తు లైను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను గ్రామస్తులు కోరారు ఈ సందర్భంగా విద్యుత్తు ఏడి కృష్ణారెడ్డిని వివరణ కోరగా ఈ కాలనీ ఏర్పడక ముందు విద్యుత్తు లైను వేశారని , విద్యుత్తు లైను ఉండగానే ఇల్లు నిర్మాణం చేపట్టారని అన్నారు అప్పటినుండి ఇప్పటివరకు ఇలాగే కొనసాగుతున్నదని తెలిపారు ఈ ప్రదేశము నుండి విద్యుత్తు స్తంభాలు మార్చుటకు సుమారు 12 విద్యుత్తు స్తంభాలు అవసరమవుతాయని ఈ విషయాన్ని ఆర్ డి ఎస్ ఎస్ అధికారులకు ప్రపోజల్ పంపించామని మంజూరైన వెంటనే విద్యుత్ స్తంభాలు మారుస్తామని తెలిపారు.

# కొర్రపాటి చెన్నకేశవులు 57వ జయంతి వేడుకలు

### ముఖ్య అతిథిగాఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపామోహన్ మాదిగ





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 15**

చిలకలూరిపేట: గుంటూరులోని అంబేద్కర్ భవనంలో కీర్తిశేషులు, దళిత రత్న, మాజీ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కొర్రపాటి చెన్నకేశవులు 57వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపామోహన్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై ముందుగా నివాళి అర్పించి అనంతరం ప్రసంగించారు.ఈ సందర్భంగా అడపామోహన్ మాదిగ మాట్లాడుతూ, కొర్రపాటి చెన్నకేశవులు దళిత సమాజం కోసం చేసిన సేవలను కొనియాడారు. ఆయన జీవితం దళితులకు ఆదర్శప్రాయమని, ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. చెన్నకేశవులు దళితుల హక్కుల కోసం నిస్వార్థంగా పోరాడారని, వారి సంక్షేమం కోసం ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన సేవలు చిరస్మరణీయం అని పేర్కొన్నారు.అనంతరం, కొర్రపాటి చెన్నకేశవులు స్ఫూర్తితో పేదలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన వారికి నివాళులు అర్పించిన ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ జూన్16**

గిద్దలూరు పట్టణం కొంగలవిడు రోడ్డు లోని ఎస్టీ కాలనీ వాస్తవ్యులు శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ జగన్నాధం చిన్న రంగయ్య(45) , నందిని (18) లు మరణించిన విషయం తెలుసుకున్న ముత్తుముల క్రిష్ణ కిషోర్ వారి నివాసం వద్దకు వెళ్లి మృతదేహాలపై పుష్ప గుచ్చులుంచి ఘనంగా నివాళులు అర్పించారు వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని పార్టీ తరుపున ఆదుకుంటామని , భరోసాను ఇచ్చారు. వీరితోపాటు పట్టణ అధ్యక్షుడు షేక్ షెహన్షా వలి , 7వ వార్డ్ బిల్లా రమేష్ , 11 వ వార్డ్ కౌన్సిలర్ లోక్కు రమేష్ , 13 వవార్డ్ ఇంచార్జి వేములపాటి చంటి , మాజీ కౌన్సిలర్ మేడం వెంకటస్వామి, రఫీ , భాషా తదితర నాయకులు పాల్గొన్నారు.

# చివరి ఎకరా వరకు సాగునీరు అందించడమే లక్ష్యం - డా. చదలవాడ అరవిందబాబు





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జూన్ 15**

రైతులకు మేలు కలిగించే విధంగా సాగునీటి ప్రణాళికను అమలు చేయడమే ప్రస్తుత కూటమి ప్రభుత్వ ధ్యేయమని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. రొంపిచర్ల మండల పరిధిలోని సుబ్బాయపాలెం నుండి పాత మాగులూరు వరకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు (ఎన్ ఎస్ పి) ప్రధాన కాల్వలో పూడికతీత, వ్యర్థాల తొలగింపు కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ చివరి ఎకరా భూమి వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నాం. మేజర్ మరియు మైనర్ కాల్వల్లోని పూడికను తొలగించడం ద్వారా నీటి ప్రవాహం నిర్ఘాటంగా జరిగేలా చేస్తున్నాం. ఇది రైతులకు ఎంతో మేలు చేస్తుంది అని పేర్కొన్నారు. పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన ఈ కార్యాచరణలో స్థానిక రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శాసనసభ్యులు అధికారులతో కలిసి కాల్వల పరిస్థితిని పరిశీలించారు. రైతులకు మేలు చేసే పనుల్లో నిర్లక్ష్యం నాణ్యతలో రాజీ ఏ మాత్రం సహించం, ప్రతి పనిచేయడంలో విధేయత, సమర్థత అవసరం అని అధికారులను హెచ్చరించారు. వర్షాకాలం ముహూర్తానికి ముందే ప్రారంభం కావడం, జూన్ నెల ప్రారంభంలోనే వర్షాలు పడటం పై రాష్ట్రాలలో జలాశయాలన్నీ కళకళలాడటం ఎంతో ఆశాజనకమని డాక్టర్ అరవిందబాబు అన్నారు. ఇది వ్యవసాయ ఉత్పత్తికి అనుకూలంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. తాగునీరు, సాగునీరు వృథా కాకుండా వినియోగించుకోవడమే మన బాధ్యత, నీటి పారుదల వ్యవస్థను పటిష్టంగా ఉంచడం ద్వారా భవిష్యత్తు తరాలకు మంచి చేయగలగడం మన చేతిలోనే ఉంది అని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇంజనీరింగ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

### మిట్టమీదిపల్లి గ్రామంలో ముత్తుముల

# సోదరులకు ఘన స్వాగతం

### సీతారామ స్వాములవారి 41వ రోజు పర్వదిన వేడుకల్లో పాల్గొన్న ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముత్తుముల సంజీవరెడ్డి తెలుగుదేశం పార్టీ శ్రేణులు





**కొమరోలు పెన్ పవర్ జూన్ 15**

కొమరోలు మండలం మిట్టమీది పల్లె గ్రామంలో ఆదివారం నిర్వహించిన సీతారాముల స్వామి వారి తిరుణాల 41 వ రోజు వేడుకలు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలకు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరులు గిద్దలూరు నియోజకవర్గం టిడిపి నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి, కొమరోలు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి తో పాటు పలువురు టిడిపి నాయకులు హాజరయ్యారు. ఆ సందర్భంగా గ్రామస్తులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి, ముత్తుముల సంజీవరెడ్డి తోపాటు పలువురు టిడిపి కూటమి పార్టీల నేతలకు గ్రామ ప్రజలు మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి సీతారాముల స్వాముల దేవాలయం వరకు వారిని మేళ తాళాలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు .ఆలయంలో కృష్ణ కిషోర్ రెడ్డి సంజీవరెడ్డి తదితరులు ప్రత్యేక పూజలు చేశారు .ఆ సందర్భంగా మిట్టమీది పల్లె గ్రామ ప్రజలతో పాటు కొమరోలు మండలంలోని ప్రజలందరూ పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో చల్లగా జీవించాలని ,భగవంతుడు వారిపై ఎల్లప్పుడూ చల్లని కరుణ కటాక్షాలు ప్రసరింప చేయాలని వారు సీతారామ స్వాములను కోరుతూ ప్రార్థించారు .అనంతరం ఆ గ్రామానికి చెందిన మద్దిలేటి ఇంటిలో ఏర్పాటుచేసిన విందుకు కృష్ణ కిషోర్ రెడ్డి ,సంజీవరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొనేని వెంకటేశ్వర్లు యాదవ్, మండల కన్వీనర్ బిజ్జాల తిరుమలరెడ్డి, కొమరోలు వార్డ్ మెంబర్ షేక్ సుభాని, గిద్దలూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి ,డైరెక్టర్ షేక్ హసీనా, కొమరోలు మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఖాదర్, కొమరోలు సహకార సంఘం మాజీ అధ్యక్షులు పులకుర్తి వెంకటేశ్వర్లు, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ తిరుమలరెడ్డి, జనసేన పార్టీ మండల కన్వీనర్ గజ్జలకొండ నారాయణ, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లికార్జున రెడ్డి, విజయ కుమార్ రెడ్డి, పెనుగొండ రమణ, అంబారపు సుబ్రహ్మణ్యం, మేడం జ్యోతి రెడ్డి, పేరాల లక్ష్మీనరసయ్య ,తుమ్మలపెంట వెంకటరమణ, షేక్ నబి ,కొమరోలు పట్టణ తెలుగు యువత నాయకులు షేక్ నాయబ్ రసూల్, బిన్నీ భాష,తో పాటు కొమరోలు ,బ్రాహ్మణపల్లి రెడ్డి చర్ల పంచాయతీలు చెందిన పలువురు కూటమి పార్టీల నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలేరమ్మ తల్లి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలి

### తిరుణాల ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొమరోలు జడ్పీటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, మండల సీనియర్ వైసీపీ నేత నాదెళ్ల వెంగయ్య చౌదరి, నాదెళ్ల చిన్న సుబ్బరాయుడు తదితరులు వైసీపీ నేతలు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు.



**కొమరోలు పెన్ పవర్ జూన్ 15**

కొమరోలు మండలం మిట్టమీదిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న పోలేరమ్మ తల్లి తిరుణాల వేడుకలకు ఆదివారం కొమరోలు మండలం జడ్పీటిసి సభ్యులు సారే వెంకట నాయుడు కొమరోలు మండల వైసీపీ సీనియర్ నాయకులు నాదెళ్ల వెంగయ్య చౌదరి , నాదెళ్ల చిన్న సుబ్బరాయుడు తదితర నేతలు హాజరయ్యారు .ఆ సందర్భంగా వైసీపీ నేతలకు గ్రామ పెద్దలు పోలేరమ్మ తల్లి తిరుణాల కమిటీ సభ్యులు శాలువా పూలమాలతో సన్మానించి ,ఘన స్వాగతం పలికారు ఆ సందర్భంగా వెంకట నాయుడు వెంగయ్య చౌదరి, చిన్న సుబ్బరాయుడు తదితరులు పోలేరమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఆ సందర్భంగా వారు పోలేరమ్మ తల్లి కరుణ కటాక్షాలు మిట్టమీదిపల్లి ప్రజలతో పాటు మండల ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రార్థించారు. సాంప్రదాయం ప్రకారం గ్రామాలలో దేవతామూర్తుల ఉత్సవాలు, తిరునాళ్ళు నిర్వహించటం గ్రామాలకు ఎంతో మంచిదని, ఇలాంటి సాంప్రదాయాలను ముమ్మందు కూడా కొనసాగించాలని వారు కోరారు. అనంతరం వేద పండితులు నాయకులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసి ఆశీర్వదించారు. ఆ గ్రామంలో నిర్వహించిన తేనెటీ విందు కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. ఆ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి ,ఎంపీటీసీలు షేక్ సుభాని,,తిరుపతి రాజు, వెంకటరమణ పలువురు సర్పంచులు, వైసీపీ నేతలు గోల్కొండ అబ్దుల్ సుభాన్, రామచంద్రుడు, నాగేశ్వరరావు, నరసింహులు ,బ్రాహ్మణపల్లె పంచాయతీలోని వైసీపీ నేతలు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# గుంటూరు తూర్పు అసెంబ్లీ మండలం అధ్యక్షులు మల్లాల లక్ష్మణ్ గౌడ్ , ఆధ్వర్యంలో వికసిత భారత సంకల్ప సభ..



**పెన్ పవర్, గుంటూరు, జూన్.15**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు 11 సంవత్సరాలు సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గుంటూరు తూర్పు అసెంబ్లీ 15 వ (12,13,14 డివిజన్స్ ) మండలం అధ్యక్షులు మల్లాల లక్ష్మణ్ గౌడ్ , ఆధ్వర్యంలో వికసిత భారత సంకల్ప సభ మరియు 70 సంవత్సరాలు పైబడ్డ వారికి ఆయుష్మాన్ భారత్ కార్డ్స్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు చెరుకూరు తిరుపతి రావు గారు విచ్చేసి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన దగ్గర నుంచి అనేక సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకొచ్చారని అన్నారు. ముఖ్యంగా 70 సంవత్సరాల పైబడ్డ అందరికీ కేంద్ర ప్రభుత్వము ఆయుష్మాన్ భారత్ కార్డ్స్ ఇస్తున్నారని 70 సంవత్సరాలు పై బడ్డవారు ఎవరైనా సరే ఆరోగ్యం బాగోలేని పరిస్థితిలో హాస్పిటల్స్ లో చూపించుకోవటానికి ఈ ఆయుష్మాన్ భారత్ కార్డ్స్ ద్వారా చూపించుకోవాలని అన్నారు. అలాగే మండలంలో వికసిత భారత సంకల్ప సభ కార్యక్రమం 2047 నాటికి వికసిత భారత్ దిశగా అభివృద్ధి చెందాలని కార్యక్రమంలో పాల్గొన్న అందరి చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నేరెళ్ల మాధవరావు, సాధు రామకృష్ణ, లక్ష్మీ కుమారి,సాయి జిల్లా ప్రధాన కార్యదర్శి %ఇ% కార్యక్రమ కన్వీనర్ చరక కుమార్ గౌడ్, కో-కన్వీనర్ దేసు సత్యనారాయణ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆముదార్లంక- జువ్వలపాలెం రిచ్‌లలో పోలీసుల గస్తీ





**భట్టిప్రోలు,పెన్ పవర్, జూన్ 15:**

కృష్ణానది పరివాహక లంక గ్రామాలైన జువ్వలపాలెం- ఆముదార్లంక పరిసర ప్రాంతాలలో చల్లపల్లి మండలం సరిహద్దులలో ఇసుకను తీసే క్రమంలో సరిహద్దుల వద్ద విభేదాలు రావడంతో ఆదివారం గస్తీని ఏర్పాటు చేసినట్లు కృష్ణాజిల్లా అవినిగడ్డ డిఎస్పి శ్రీవిద్య తెలిపారు.ఈ మేరకు రేపల్లె డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు ఆదేశాల ప్రకారం భట్టిప్రోలు ఎస్ఐ ఎం శివయ్య,కొల్లూరు ఎస్ ఐ అమర్తవర్ధన్, మరియు చల్లపల్లి ఎస్సై లు ఆయా పోలీస్ స్టేషన్ ల సిబ్బందితో కృష్ణానది ఇసుక రీచ్ ల వద్ద గట్టి గస్తీలను ఏర్పాటు చేశారు.

# చెస్ పోటీల్లో విజేతలకు బహుమతులు



**గిద్దలూరు పెన్ పవర్ జూన్16**

గ్రంథాలయంలో చదవటం మాకిష్టం అనే కార్యా క్రమంలో భాగముగా ఆదివారం నాడు చెస్ పోటీ ఆటలు ఆటలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతగా నిలిచిన లలిత్ ,సుహిత్ స్వరూప్ అనే విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకూరాలు ప్రసన్న కుమారి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సంస్థ అధ్యక్షులు బి. రామిరెడ్డి గ్రంథాలయం అభివృద్ధి సంస్థ కార్యదర్శి ఫరూఖ్. యువ ప్రగతి పథం సభ్యులు పి కుశ్వంత్ రెడ్డి కే శ్రీనివాసులు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# నర్రవాడ వెంగమాంబ తిరుణాలకు ప్రత్యేక బస్సులు




**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూన్ 15**

నర్రవాడ వెంగమాంబ తిరుణాలకు కనిగిరి నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు కనిగిరి డిపో మేనేజర్ మహమ్మద్ సయానా బేగం తెలిపారు. ఈనెల 18, 19న జరగనున్న వెంగమాంబ తిరునాళ్ల మహోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈఅవకాశన్ని ప్రజలు, భక్తులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# డాక్టర్ పులి శ్రీనివాస ప్రసాద్‌కు వరల్డ్ ఇన్ఫ్లుయెన్సర్ అవార్డు





**కంభం, పెన్ పవర్ జూన్ 15:**

ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ పులి శ్రీనివాస్ ప్రసాద్ కు జాతీయ సాక్షరత సమితి వారు కలకత్తాలో జరిగిన ఓ కార్యక్రమంలో వరల్డ్ ఇన్ఫ్లుయెన్సర్ అవార్డును ప్రదానం చేశారు. ఆదివారం కలకత్తాలోని చిత్రంగడ ఆడిటోరియం నందు వివిధ రంగాల్లో విశేష అనుభవం గడించిన పలు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ వ్యక్తులను ఎంపిక చేసి అవార్డులతో సత్కరించారు. అందులో భాగంగా, సమైక్య ఆంధ్రప్రదేశ్ నుండి, కంభం పట్టణానికి చెందిన శ్రీనివాస ప్రసాద్ కు మాత్రమే అవార్డు దక్కింది. ఈ అవార్డు క్రింద జ్ఞాపిక పతకం, ప్రశంసా పత్రాన్ని, నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సత్యజిత్ భట్టాచార్య, భారత చిత్ర నిర్మాణ సంస్థ, పశ్చిమ బెంగాల్ అధ్యక్షుడు సవ్యసాచి ఈ అవార్డును అందజేశారు. తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన జాతీయ సాక్షరత సమితి వారికి శ్రీనివాస ప్రసాద్ ధన్యవాదములు తెలియజేస్తూ సేవకు ప్రతిరూపమైన, మదర్ థెరిస్సా నడయాడిన కలకత్తా నగరంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం, మరచిపోలేని మధుర జ్ఞాపకంగా మిగిలిపోతుందని, వారిని ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కోరారు.

# ఈనెల 24న వై.ఎస్. షర్మిలారెడ్డి పర్యటనను జయప్రదం చేయండి

## డిసిసి అధ్యక్షులు షేక్ సైదా, జిల్లా ఇన్చార్జి గౌతు సత్యేంద్ర బాబు

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం జూన్ 15:**

ఈనెల 24వ తేదీన ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిల రెడ్డి జిల్లా పర్యటనను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఒంగోలు జిల్లా పార్టీ కార్యాలయం లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా, జిల్లా ఇన్చార్జి సత్యేంద్ర బాబు పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిల రెడ్డి జూన్ 9వ తేదీ నుండి ఈ నెల 29వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పర్యటంలో భాగంగా ఈనెల 24వ తేదీ ఒంగోలు రానున్న సందర్భంగా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తరలి రావాలని షేక్ సైదా, సత్యేంద్ర బాబు కోరారు. 24వ తేదీ నెల్లూరు జిల్లా నుండి మధ్యాహ్నం రెండు గంటలకు ఒంగోలు అంబేద్కర్ భవన్ లో జరిగే జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొంటారని వారు తెలిపారు. షర్మిలా రెడ్డి తో పాటు ఈ సమావేశంలో రాష్ట్ర అనుబంధ సంఘాల నాయకులు ఇతర ముఖ్య నాయకులు పాల్గొంటారని వారు తెలిపారు. షర్మిలారెడ్డి జిల్లా పర్యటనకు సంబంధించి రూట్ మ్యాప్ ను, మీటింగ్ ఏర్పాట్లును జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ఆధ్వర్యంలో పార్టీ నాయకులుఈ సందర్భంగా పరిశీలించారు. ఈ సమావేశంలో జిల్లాలో నెలకొన్న వివిధ సమస్యలపై చర్చించి ,తీర్మానించి భవిష్యత్తు ఉద్యమాలను రూపకల్పన చేయడం జరుగుతుందని, అలానే జిల్లాలో పార్టీ సంస్థాగత



నిర్మాణంపై వై.ఎస్ షర్మిల రెడ్డి దిశా నిర్దేశం చేస్తారని ,ఈ సందర్భంగా అనేకమంది వివిధ పార్టీల నుండి వై.ఎస్. షర్మిలా రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు టీ. నాగలక్ష్మి ,రాష్ట్ర కేకేసి అధ్యక్షులు దర్శి నియోజకవర్గ సమన్వయకర్త కైపు వెంకటకృష్ణారెడ్డి ,యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త బి.ఆర్. గౌస్ కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవరపల్లి సుబ్బారెడ్డి , రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ వద్దండి మల్లికార్జున్ రావు,జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మన్నం ప్రసన్నరాజు ,జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సుదర్శన రవి, రాష్ట్ర కేకేసి ప్రధాన కార్యదర్శి




సుధీర్ వర్మ, జిల్లా జిల్లా కేకేసి అధ్యక్షులు ఉంగరాల శ్రీనివాసరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసుల్, గోరంట్ల కోటేశ్వరరావు ,జిల్లా ప్రధాన కార్యదర్శి విరిగినేని వెంకట నరసయ్య ,పైన%ళి% మధు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ ,జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ వలి ,ఒంగోలు, తర్లుపాడు, పొదిలి మండల పార్టీ అధ్యక్షులు టి. బుజ్జి షేక్ హుస్సేన్, కొట్టు వరప్రసాద్ బాబు, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిలు దాసర రవి, వీ. రాజశేఖర్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్, గిడియన్, బి .జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నారాయణ స్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు








**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 15**

చంద్రశేఖరపురం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానంలో స్వామివారికి భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు శ్రీ నారాయణస్వామిని దర్శించుకొనుటకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, శ్రీ నారాయణ స్వామి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు మంకాల శివప్రసాద్ శర్మ నారాయణస్వామి మూల విగ్రహ మూర్తికి శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులకు అభిషేకం ప్రత్యేక పూజలు చేశారు అనంతరం భజంత్రీల మేళతాళాల నడుమ వేదమంత్రాలతో గోశాలలో గోపూజ కార్యక్రమం నిర్వహించారు తదుపరి మహా నైవేద్యాంతో ఆలయ ఆవరణము చుట్టు ప్రదక్షిణలు చేసి పొంగలిని స్వామివారికి సమర్పించారు ఈ సందర్భంగా భక్తులు పొంగలి షెడ్ లో పొంగలి, నైవేద్యమును తయారుచేసుకొని భక్తిశ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకొని నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా అర్చకులు భక్తులకు గోత్రనామాలతో ఆశీర్వదించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకట్రావు, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్ కుటుంబ సభ్యులు, దుగ్గని రోశయ్య భక్తులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండు వాహనాలు ఢీ

## ఒక వ్యక్తి మృతి.. -13 మందికి గాయాలు






**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెనపవర్ జూన్ 15**

బొప్పాయి కూలి పనులకు వెళుతున్న ఐషర్ లారీ, మామిడి కాయలతో వస్తున్నా బోలెరో వాహనాలు ఢీకొని ఒక వ్యక్తి మృతిచెందగా 13 మంది కూలీలకు తీవ్ర గాయాలైన సంఘటన యర్రగొండపాలెం సమీపంలోని అనకుంట వద్ద ఆదివారం తెల్లవారుజామున జరిగింది. నంద్యాల నుంచి బొలెరో వాహనం 565 జాతీయ రహదారి మీదుగా యర్రగొండపాలెం నుంచి మాచర్లకు వెళుతుంది. అయితే ఇదే సమయంలో యర్రగొండపాలెం మండలంలోని చెన్నరాయినిపల్లి, గడ్డమీద పల్లి గ్రామాలకు చెందిన 25 మంది బొప్పాయి కూలీలను ఐషర్ లారీలో ఎక్కించుకొని యర్రగొండపాలెం మీదుగా బొప్పాయి కోసేందుకు దొనకొండ ప్రాంతానికి వెళుతున్నారు. ఇదే సమయంలో యర్రగొండపాలెం సమీపంలోని అనకుంట దగ్గర ఎదురెదురుగా వస్తున్న బొలెరో వాహనం లారీ ఢీకొన్నాయి ఈ ప్రమాదంలో బొలెరో వాహనం డ్రైవర్ గా ఉన్న ఉన్న తెలంగాణ రాష్ట్రాం మిర్యాలగూడెంకు చెందిన వ్యక్తి సందీప్ కు తీవ్ర గాయాలయ్యాయి. కాగా కూలీలను లారీలో ఎక్కించుకుని తీసుకు వెళుతున్న లారీ డ్రైవర్ షీలా కుమారస్వామి(40) ఆ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. ఇతనిది తెలంగాణ రాష్ట్రంలోని నాగర్ కర్నూలు ప్రాంతంలోని తాళ్లూరు మండలానికి చెందిన వ్యక్తి గా గుర్తించారు. బొప్పాయి కోత కూలీలుగా వెళ్లిన గడ్డమీద పల్లి, చెన్నరాయన పల్లి గ్రామాలకు చెందిన 25 మంది బొప్పాయి కోత కూలీలలో 13 మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 సహాయంతో యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చేర్పించారు. ప్రాథమిక చికిత్సలు అందించారు. మెరుగైన చికిత్సల నిమిత్తం నరసరావుపేట, వినుకొండ ప్రాంతాలకు తరలించారు. సంఘటన స్థలాన్ని యర్రగొండపాలెం ఎస్సై పి చౌడయ్య సందర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. 565 జాతీయ రహదారిపై రెండు వాహనాలు అడ్డదిడ్డంగా పడి ఉండడంతో కలిగిన ట్రాఫిక్ అంతరాయాన్ని ప్రోక్లైనర్ల సహాయంతో రోడ్డు ప్రక్కకు జరిపించారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఇటీవలనే బొప్పాయి కోత కూలీలుగా యర్రగొండపాలెం మండలంలోని గడ్డమీద పల్లి గ్రామానికి చెందిన నలుగురు కూలీలు నరసరావుపేట ప్రాంతానికి వెళుతూ పల్నాడు జిల్లా వినుకొండ సమీపంలోని శివాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. ఆ ఘటన మరువకముందే తిరిగి అదే గ్రామాలకు చెందిన 13 మంది కూలీలకు తీవ్ర గాయాలు కావడంతో ఆయా గ్రామాల ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. బతుకుతెరువు కోసం వెళితే ప్రమాదాలు జరిగి ప్రాణాలే పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెరుగైన ఉపాధి పనులు కల్పించి ఆదుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.


# ఆకాశం నిండా కమ్ముకున్న కారు మేఘాలు

## చిరుజల్లులు చిలకరించి కనుమరుగైన వర్షం

## సిమెంట్ రోడ్లు తడవడానికి పరిమితమైన చిరుజల్లు







**కొమరోలు పెన్ పవర్ జూన్ 15**

వర్షం కోసం ఎదురు చూస్తున్న మండల ప్రజలకు ,రైతాంగానికి ఆదివారం సాయంత్రం మారిన వాతావరణం మరోసారి తీవ్ర నిరాశకు గురిచేసింది. గత వారం రోజులుగా ఎండలు మెండుగా కాస్తున్నాయి అప్పుడప్పుడు ఆకాశం మేఘాలతో నిండి ఉంటున్నప్పటికీ వర్షపు జాడ కనిపించడం లేదు. దీనితో ఎండ తీవ్రత, ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు .భారీ వర్షాలు కురిసి వాతావరణం చల్లబడుతుందని ఎదురుచూస్తున్న ప్రజానీకానికి తీవ్ర నిరాశే ఎదురవుతున్నది. సకాలంలో వర్షాలు కురువకపోవడంతో పంటల సాగుకు రైతులతో పాటు పశుపక్షాదులు కూడా తాగునీటికి అల్లాడుతున్నాయి. ఆదివారం సాయంత్రం ఆకాశం కారు మబ్బులతో నిండిపోయింది .దీనితో ఒక మోస్తరు వర్షమైనా కురుస్తుందని ఆశించారు. అయితే కేవలం సిమెంట్ రోడ్లు తడవడానికే అన్నట్లుగా చిరుజల్లులు చిలకరించి వర్షం కనుమరుగయింది. దీనితో ప్రజలు మరోసారి తీవ్ర నిరాశ గురయ్యారు అయితే వివాహాల సీజన్ అయినందువల్ల చిరుజల్లు కూడా వివాహాల కార్యక్రమాలకు అంతరాయం కలిగిస్తున్నాయి.